*ప్రతి పనికీ 'ప్లాను ప్లాను' అనే 'సదా ప్లానింగ్‌రావు' సరదా ప్రయాణం* ***చూడండి!***

# ప్లానింగ్ నెవర్ ఫెయిల్స్

## ప్రతిగడుపు విశ్వనాథరావు

**రాయపూర్ స్టేషను బైటనుంచి కూజాకొని, నీళ్ళునింపి పరుగెత్తుకుంటూ వచ్చాడు సదాశివ రావు. రెండవ చేతిలో కమలాపళ్ళతో లుంగీ, బనీనులో వున్నాడు.**

ప్లాట్‌ఫారంమీద తనట్రైను లేదు. ఇక్కడ షంటింగ్ అవాలిగా. షంట్ అయి రైలు ఎదుటిప్లాటుఫారంమీదకు రావాలి. అక్కడకూడా ట్రెయిన్ లేదే ఏమో ఇంకా షంట్ అయి రావాలేమో. ఎదుటి ప్లాట్‌ఫారంమీదకుపరుగెత్తాడు. అక్కడ ఏమీ హడావుడి లేదే!



"కొంపతీసి..." ఆ ఆలోచనే కంపరం పుట్టించింది.

"క్యా భాయి, ఛత్తీస్‌గఢ్ ఎక్స్‌ప్రెస్ అభీ నహీ ఆయా?" ("ఛత్తీస్‌గఢ్ ఎక్స్‌ప్రెస్ ఇంకా రాలేదా?" అని అడిగాడు.

చాయ్‌వాలా ఎగా దిగా చూసి, "ఆయా క్యోం నహీ? ఆయాభీ ఔర్ చలా భీ గయా". (రాకేం! వచ్చిపోయింది కూడా) అని బదులు చెప్పాడు.

గతుక్కుమన్నాడు సదాశివరావు.

"క్యోం. బాబు తుమ్ పానీ భరతే కహా గయేక్యా?" (ఏమిటి. నువ్వు నీళ్లు



## పరిచయం

ఆంధ్రుడినే. కాని, పుట్టిపెరిగింది కాశీలో. తండ్రి [illegible]బ్బారావుగారు తెలుగు అభిమాని. ఇంటోనే తెలుగు నేర్పించారు. నేడు నేను తెలుగు పాఠకులకు వినోదం కలిగించినా, విసుగు కలిగించినా దానికి పురాణం, వాకాటి బాధ్యులు. నా మొదటి కథ పురాణం ఢిల్లీలో ఉన్నప్పుడు తెలుగు "సైనిక్ సమాచార్"లో వేయించి వీపు తడుతూ వచ్చారు. వాకాటి సహ ఉద్యోగిగా ఉన్నప్పుడు కథా రచనలో అడుగులు వేయించి ప్రేరణ కలిగించారు.

తెలుగులో ముప్ఫయి వరకు కథలు, కొన్ని అనువాదాలు రాశాను. హిందీ ఇంగ్లీషు భాషల చెవులను కూడా మెలిపెట్టాను. తెలుగునాడుతో నిరంతర సంబంధం వుంటుందని 'ఆంధ్ర జ్యోతి' దినపత్రికలో 'రైతు లోకం' రాస్తూ వుంటాను.

తెలుగు పత్రికలు, సినిమాలు అంటే చెవి కోసుకునే భార్య, ఢిల్లీ తెలుగు బడిలో చదువుతున్న ముగ్గురు అమ్మాయిలు వున్నారు కేంద్రప్రభుత్వంలో పరిశోధనా అధికారిగా వుంటున్నాను.

—పులిగడ్డ విశ్వనాథరావు

ని[illegible]తూ ఉండిపోయావా?) అని చాయ్ వాలా వెటకారంగా అడిగాడు.

తనవద్ద కానీలేదు. టికట్టు లేదు. వున్నదల్లా కూజా, అరడజను కమలాపళ్ళు, తన కుటుంబం. సామాన్లూ అన్నీ ట్రేసులోనే వున్నాయి. చాయ్‌వాలా వద్ద టీ త్రాగుతున్న ఒక ఆసామి సదాశివరావుని చూసి, "అబ్ ఖూబ్ పానీపియో ఔర్ సంతరా ఖావ్" (ఇహ దండిగా నీళ్లు త్రాగి కమలాపళ్ళు తిను) అని హాస్యమాడాడు.

సదాశివరావు ఢిల్లీలో కేంద్ర ప్రభుత్వంలో ఉద్యోగం చేస్తున్నాడు. అతడు చాలా జాగ్రత్త మనిషి అని ప్రతీతి. అతడు ఏ పని చేసినా అలికి ముగ్గు వేసినట్లు వుంటుందని అందరూ అనుకుంటూ వుంటారు.

"ఏ పని చేసినా ముందు దాని మంచి చెడ్డలను క్షుణ్ణంగా ఆలోచించి, ప్లాను వేసి మరీ చేస్తాను. అందుకే నేను జీవితంలో ఎప్పుడూ ధోకా తినలేదు. ఏ పనైనా ముందుగా ప్లానువేసి, తగు జాగ్రత్తలు తీసుకుని కార్యరూపంలో పెడితే ఎందుకు దెబ్బ తింటుంది?ప్లానింగ్ నెవర్ ఫేల్స్" అని అతడు బల్ల గుద్ది చెబుతాడు.

సదాశివరావు ఆఫీసులో పనులనుకూడా ఓపికగా ప్లానుచేసి, అతి జాగ్రత్తగా చేస్తాడు. అతడిపనిలో తప్పులుకాని ఉంటే రేపు ఏ దర్యాప్తు జరిగినా అవి తనవి కావని, ఇతరులవని రుజువు అయేలా సాక్ష్యాధారాలు భద్రపరుస్తాడు.

సదాశివరావు ప్రతిచర్యలో అతడి ప్లానింగ్ ఉట్టిపడుతూంటుంది. అతడు లంచ్‌టైములో భోజనం చేయడంకూడా చూడముచ్చటగా ఉంటుంది. సరిగ్గా ఒంటి గంటకు అతడు బాగ్‌లోంచి తళతళ మెరిసే కారియర్ ఒక పండు తీసి, చెమ్చా చాకుతోసహా టేబిల్‌మీద కాగితం పరిచి దానిపై సర్దుతాడు. మోచేతిమీద తెల్లటి టవల్, సబ్బు పెట్టెతో బాత్‌రూమ్‌కు వెళ్ళి పదిహేను నిమిషాలు కడుక్కుని భోజనం చేస్తాడు. తర్వాత టూత్‌బ్రష్ టూత్ పేస్టుతో పదిహేను నిమిషాలు పళ్ళుతోముకుంటాడు.

ఇంక రైలు ప్రయాణంలో సదాశివరావు చేసే ప్లానింగ్, తీసుకునే జాగ్రత్తలు చెప్పనే అక్కరలేదు. "నేను ఎన్నడూ రైలు ప్రయాణంలో రిస్క్ తీసుకోను. రెండు నెలలు ముందుగానే సన్నాహాలు మొదలెడతాను. నా రైలు ప్రయాణం ఒక పాటలా సాఫీగా జరిగిపోవాల్సిందే" అని సదాశివరావు గర్వంగా అంటూ వుంటాడు.

సదాశివరావు గమ్యస్థానంలోగల పరిచితులకు, చుట్టాలకు ఉత్తరాలు రాసి తిరుగు ప్రయాణానికికూడా ముందుగానే రిజర్వేషను చేయించుకుంటాడు. ప్రయాణానికి ముందు నాలుగు జాబితాలుకూడా తయారు చేస్తాడు.

ఒకటి – ప్రయాణంలో అవసరమైన సామాన్ల జాబితా. దీనిని తయారు చేసుకుని అన్ని సామాన్లను సమకూర్చుకుంటాడు. ఈ జాబితా ప్రయాణంలో సామాన్లు అన్నీ పదిలంగా వున్నదీ, లేనిదీ చెక్ చేసుకోవడానికి పనికొస్తుంది. రెండు–ప్రయాణం ముందు తాను చేయవలసిన జాబితా. మూడు–గమ్యస్థానంలో చేయవలసిన పనులు, కాని చూడవలసిన స్థలాలు, మనుషులు కాని, కొనవలసిన సామాన్లుకాని ఈ జాబితాలో ఉంటాయి. నాలుగు-తిరుగు ప్రయాణంలో సామాన్ల


దసరా, దీపావళి పండుగల సందర్భమున

ఆరాధన కొత్తగూడెంవారు 14-9-81 నుండి 31-10-81 వరకు క్యాషు బిల్లు నెంబర్లపై లాటరీ ద్వారా అందించు బహుమతులు.

1. ప్రతి వారం లాటరీ ద్వారా 5 బహుమతులు కలవు (6 డ్రాలు, 30 బహుమతులు)
2. 14-9-81 నుండి 31-10-81 వరకు మొత్తం బిల్లులపై లాటరీ ద్వారా 21 బహుమతులు కలవు. ఈ అవకాశంను ఉపయోగించుకుని బహుమతులు పొందగోరుచున్నాము.

VIMAL A RELIANCE PRODUCT

విమల్ షో రూం ఆరాధన

కొత్తగూడెం

వివరాలు ఈ జాబితాలో ఉంటాయి. తిరుగు ప్రయాణంలో కొత్త సామాన్లు చేరవచ్చుగా.

అతడు ప్రస్తుతం ఎల్.టి.సీ. (అనగా ప్రభుత్వ ఖర్చుపై) కుటుంబంతోసహా విశాఖపట్టణం వెళ్ళివస్తున్నాడు. ప్రయాణ సన్నాహాలు మూడునెలల ముందుగా ప్రారంభించాడేమో ప్రయాణం ఇంత వరకు సవ్యంగా ప్లాను ప్రకారం సాగిపోయింది. అతడు కుటుంబం తిరుగు ప్రయాణం చేస్తున్న రైలు రాయపూర్ చేరింది. అక్కడ ఢిల్లీ బోగీని వేరుచేసి ఛత్తీస్‌గఢ్ ఎక్స్‌ప్రెస్‌కు జతపరుస్తారు. ఈ షంటింగ్ కార్యక్రమం ముప్పావు గంట వరకూ కొనసాగవచ్చు.

బైటకు వెళ్ళి ఒక కూజా కొనుక్కువస్తే పిల్లలకు చల్లటి నీళ్ళు లభిస్తాయి. తన కాళ్ళు, చేతులకీ కాస్త చలనం కూడా కలుగుతుందని సదాశివరావు భావించాడు. ముందు కూజా జల్లెడమాదిరి కారడంతో దానిని పారవేయవలసివచ్చింది.

జాగ్రత్త మనిషికదా. టైము చూశాడు. ప్లాటుఫారంమీద రైల్వే ఉద్యోగస్తులను కనుక్కున్నాడు. అంతా ముప్పావు గంట నుంచి ఒక గంట పట్టవచ్చునని చెప్పారు. బాగానేవుంది. ఎక్కువఅయితే కూజాకొని నీళ్ళు నింపడానికి 10 నిముషాలు మాత్రమే పట్టవచ్చు.

ఇంతకీ ఆలస్యమైతే బోగీ షంట్ అయి ఎదుటి ప్లాటు ఫారం మీద వుంటుంది. అంతే. లుంగీ, బనీనుతోనే బైలుదేరాడు. జేబులో ఐదు రూపాయల నోటు వుంచుకున్నాడు. ఆ ప్లాటుఫారం మీద కాని, ఇతర ప్లాటుఫారాల మీద కాని కూజాలు అమ్మడం లేదట. స్టేషను బైట అమ్ముతారని తెలిసింది. ఇంకా బోలెడంత టైముంది. దూర ప్రయాణం. ఎండాకాలం. దాంట్లో పిల్లలు కూడా తోడువున్నారు. చల్లటినీళ్ళు అవసరం. బైటకు వెళ్ళి కూజా కొని తేవడానికి సమయం వుందో, లేదో కనుక్కున్నాడు. వెళ్ళి రావడం 15 నిముషాలకంటె యెక్కువ పట్టదని తెలిసింది.

స్టేషను బైటకు వడివడిగా నడిచాడు. కొద్ది దూరంలో కూజాలు కనబడ్డాయి. రెండు రూపాయలు చెల్లించి కూజా తీసుకుని గబగబా తిరిగి వచ్చేసరికి ఢిల్లీబోగీ యథాస్థానంలోనే వుంది. ఎంత హైరాన పడి పోయాడు. పూర్తిగా 15 నిముషాలు పట్టేదే ప్లాటుఫారంమీద కుళాయివద్ద [illegible] రైలులోకి వచ్చి సీటు కింద

ఆనందాన్ని కలిగించి ఆలోచన రేకెత్తించే
మీ ప్రియమైన
ప్రియ
నవరస మాసపత్రిక
త్వరలోనే మీ ముందుకు రాబోతోంది
ఈ ఏటి ఉత్తమనటుడు అక్కినేని ముఖచిత్రం
మాదిరెడ్డి సులోచన సీరియల్ బంగారుబొమ్మ
ఈ ఏటి ఉత్తమ నేపథ్యగాయకుడు
యస్పీ బాలసుబ్రహ్మణ్యం చే మీ సందేహాలకు సమాధానాలు
ఇంకా
కథలు, సత్యమూర్తి కార్టూన్ సీరియల్, మీరింతవరకు ఊహించని సరికొత్త శీర్షికలు, సినీ వ్యాఖ్యలు, చిత్ర విచిత్రమైన పజిల్స్—అన్నీకలిపి కేవలం ఒక్క రూపాయిన్నరకే!
సంవత్సర చందా (ప్రత్యేక సంచికతోకలిపి) 20 రూపాయలు
MO కూపన్‌లో మీ అడ్రస్ స్పష్టంగా రాయటం మరువద్దు
ఏజన్సీ వివరాలకు: సర్క్యులేషన్ మేనేజర్
వంశీప్రియ
2-1-527/5 న్యూనల్లకుంట, హైదరాబాదు-500044

నిమిషాలలో
వేడి నీటిని పొందండి
వీనస్, విజయ్,
విట్రాలిన్, రాకోల్ట్
మరియు ఎలక్ట్రిక్
వాటర్ బాయిలర్స్



సేల్సు మరియు
సర్వీసింగ్ చేయువారు:
లక్ష్మి ఎంటర్‌ప్రైజెస్
గవర్నమెంట్ హాస్పటల్ ఎదుట
స్టేషన్‌రోడ్ • గుంటూరు
Shankar Ads




కూజా పెట్టి సేద తీర్చుకుంటున్నాడు.

ఇంకా ఐదు నిముషాలు గడిచాయో లేదో చంటివాడు సీటు కింద చూసి "నాన్నా. నాన్నా చూడు. ఈ కూజా కూడా...." అని తన కుడిచేయి వేళ్ళన్నిటినీ మడిచి చిటికెన వేలును మాత్రం ఎత్తి చూపాడు. వాడి విట్ చూసి సదాశివరావుకు ఆనందం కలిగినా కూజా కారుతోందని భలే చిరాకేసింది.

"ఈ కూజాకు కూడా చిల్లున్నట్టుంది" అంది సదాశివరావు భార్య 'మీరెప్పుడూ యింతే' అన్నట్టు మొహం పెట్టి.

సదాశివరావు సీటుక్రింద చూశాడు. కూజా విసర్జించిన నీటిలో బెడ్డింగు. పెట్టెలు తడుస్తున్నాయి. ఇదివరకు కూజా కూడా యిలాగే అఘోరిస్తే దానిని బైటకు పారవేయడం జరిగింది.

"అక్కడ నీరునింపి చూడవలసింది. కాని టైం వుంటుందో, లేదో అని గబగబా వచ్చి ప్లాటుఫారంమీద కుళాయివద్ద నింపాయింకేం చేయడం?" అని సదాశివరావు వాపోయాడు

"దాన్ని అంచక్కా పట్టాలమీదకు గిరాటువేయండి. మరేం చేస్తాం" అంది భార్య.

ఎండా కాలం. దూరప్రయాణం. ఈ లైనులో గంటల తరబడి నీళ్ళు దొరకవు ఇంతకీ వేడి నీళ్ళో, చల్లటి నీళ్ళో, ఏవో నీళ్ళు అంటూ వుండాలిగా. ఇదివరకు పూర్తిగా పదిహేను నిముషాలు పట్టలేదు. కూజా మార్చి. అక్కడే నీళ్ళు నింపి తెస్తే పూర్తిగా పదిహేను నిముషాలు పట్టవచ్చు. ఇంకా కనీసం ఇరవై ఐదు నిముషాల టైము వున్నట్టుంది.

"బైటకు వెళ్ళకండి. కూజా పారేసి రండి" అని భార్య వారించింది.

"బోలెడంత టైము వుందిలే" అని కూజా పట్టుకుని పరుగు పరుగున స్టేషను బైటకు వెళ్ళి కూజా మార్చాడు. దగ్గరలోనే హోటలువుంటే నీళ్ళు నింపాడు. ఫర్వాలేదు. కూజా కారడంలేదని రూఢి చేసుకుని టైం చూసుకోబోయాడు. ఇందాక చేతి గడియారం చెమటవల్ల చేతికి రాసుకున్నట్టువుంటే తీసి పెట్టెలో పెట్టేశాడు. ఇంకొకర్ని కనుక్కుంటే లాభంలేదు. ఐదు పది నిముషాల తేడా ప్రతి గడియారంలో వుండనే వుంటుంది. కూజాతో గబగబా పరుగెత్తుకు పోతూంటే దారిలో మాంచి కమలాపళ్ళు కనబడ్డాయి. రూపాయికి నాలుగుట. మన వూళ్ళో ఈ సైజు పళ్ళు రెండుకూడా యివ్వరే. కాని ఎలా పట్టికెళ్ళడం. టైము లేదే. ఎలాగో అలాగ పట్టుకెళ్తే బాగుండును. తప్పకుండా టైము వుంటుంది. ఎంతలా చూసినా పదిహేను నిమిషాలే గడిచి వుంటుంది. మూడు రూపాయలు యిచ్చి డజను కమలాపళ్ళను కాగితపు సంచిలో వేయించి పరుగెత్తసాగాడు. ఇంతలో కాగితంసంచి చిరిగి పళ్లు పడిపోయాయి. దొర్లుకుపోతున్న పళ్ళను ఏరి లుంగీ నడుంకొసలో చుట్టి పరుగు లంఘించాడు. తీరా వచ్చి చూస్తే రైలు వెళ్ళిపోయింది.

అతడు స్టేషను మాష్టర్కి తన గోడు చెప్పి ఛత్తీస్‌గఢ్ ఎక్స్‌ప్రెస్‌లో ఢిల్లీ బోగీలో ఉన్న తన కుటుంబాన్ని ఖంగారు పడకుండా ఢిల్లీ చేరుకోమని తాను వెనుక బండిలో వస్తున్నట్టు ప్రక్క స్టేషనుకు కబురు చేయించాడు. వెనువెంటనే మరో బండి ఎక్కి. నాగపూర్‌లో ఢిల్లీకి వెళ్ళే బండికి మారి టికట్టు లేకుండా ప్రయాణం చేస్తూ. టికట్టు ఎక్జామినర్స్‌కి సంజాయిషీలు చెప్పుకుంటూ నిద్రాహారాలు లేకుండా (కమలా పళ్ళు వున్నాయి అనుకోండి) లుంగీ. బనీనులో. చేతకూజాతో ఢిల్లీ చేరుకున్నాడు. అక్కడ భార్య స్టేషనులో పాంటు. షర్టుతో వేచివుంది.

ఇంతకీ సదాశివరావు ప్లానింగ్ అంతా ఏమయినట్టు?

